493) పాడి

ప॥ ఇట్టి బ్రాహ్మణ్య మెక్కుడు యిన్నిటిలోన। దట్టమై తదియ్యులకె తగును బ్రాహ్మణ్యము॥

చ॥ హరిగొలిచేవారి కమరు బ్రాహ్మణ్యము। పరమవైష్ణవమే పో బ్రాహ్మణ్యము।
హరిణోర్ధ్వపుండ్రదేహులవొటే బ్రాహ్మణ్యము। తిరుమంత్రవిధులదే తేకువ బ్రాహ్మణ్యము॥

*****************************************************************************************************************************



*****************************************************************************************************************************

చ॥ సతమై చక్రాంకితులచరితే బ్రాహ్మణ్యము। పతిశరణాగతియే బ్రాహ్మణ్యము।
వెతలేని వీరలసాత్వికమే బ్రాహ్మణ్యము। తతి ద్వయాధికారులే తప్పరు బ్రాహ్మణ్యము॥

చ॥ అంచ బరమభాగవతాధీనము బ్రాహ్మణ్యము। పంచసంస్కారాదులదే బ్రాహ్మణ్యము।
యెంచగ శ్రీవేంకటేశు డితడే బ్రహ్మణ్యుడు। ముంచి యీతనివారొటే మొదలిబ్రాహ్మణ్యము॥